
సాక్షి
గుంటూరు
శనివారం । 9 । ఆగస్టు । 2025



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శుక్రవారం 589.10 అడుగులకు చేరింది. ఇది 312.0450 టీఎంసీలకు సమానం.



అమ్మవారికి వెండి గాజులు

దాచేపల్లి : నారాయణపురానికి చెందిన తోట వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు రూ.1.50 లక్షల విలువైన వెండి గాజులను స్థానిక వీర్ల అంకమ్మ తల్లికి బహూకరించారు.

నాగదేవతగా బూర్గులమ్మ



రేపల్లె: శ్రావణ శుక్రవారం నాడు గ్రామ దేవత బూర్గులమ్మ వారికి నాగదేవత అలంకరణ చేశారు. తొలుత అమ్మవారికి సుప్రభాత సేవ జరిగింది. పంచామృతాభిషేకాలు చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

నెమలి పింఛాలతో భ్రమరాంబకు అలంకారం



పెదకాకాని: భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారిని నెమలి పింఛాలతో అలంకరించారు. పెదకాకాని శివాలయానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా డీసీ గోగినేని లీలాకుమార్ ఏర్పాట్లు చేశారు.

మహంకాళీ ఆలయంలో వరలక్ష్మీ వ్రతం




దుగ్గిరాల: కంఠంరాజు కొండూరు గ్రామంలోని మహంకాళీ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతంతోపాటు విశేష పూజలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సామూహికంగా వ్రతాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన దంపతులు వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈవో కె.సునీల్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ముగిసిన భూ వరాహ స్వామి జయంతి వేడుకలు



తాడేపల్లిరూరల్: సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై మూడు రోజులుగా నిర్వహిస్తున్న భూ వరాహస్వామి జయంతి వేడుకలు శుక్రవారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు మాట్లాడుతూ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి మంగళాశాసనాలతో భూ వరాహస్వామి వారికి పంచామృతాలతో విశేష అభిషేకం, అర్చన నిర్వహించామన్నారు. హయగ్రీవ జయంతిని పురస్కరించుకుని హయగ్రీవ హోమం, పూర్ణాహుతి, స్వామి వారికి అష్టోత్తర శతనామార్చన, ఆశీర్వచనంతో కార్యక్రమాలు వైభవంగా జరిగాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భూ వరాహ స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని తెలిపారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా పురాణం వెంకటాచార్యులు, శకుంతల దంపతులు పద్మావతి అమ్మవారికి వివిధ రకాల స్వీట్లు, వస్త్రాలు పండ్లతో సారెను అందజేశారు.

పశ్చిమ డెల్టాకు 7,713 క్యూసెక్కులు విడుదల



దుగ్గిరాల: విజయవాడ ప్రకాశం బ్యారేజ్ నుంచి శుక్రవారం 7,713 క్యూసెక్కులు విడుదల చేసినట్లు నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 12 అడుగులు నీటి మట్టం ఉంది. దుగ్గిరాల సబ్ డివిజన్ హైలెవెల్‌కు 300, బ్యాంక్ కెనాల్‌కు 1,861, తూర్పు కాలువకు 702, పశ్చిమ కాలువకు 277, నిజాంపట్నం కాలువకు 449, కొమ్మూరు కాలువకు 3,180 క్యూసెక్కులు విడుదల చేశారు. బ్యారేజి నుంచి 18,125 క్యూసెక్కులు సముద్రంలోకి వదులుతున్నారు.



బ్రాడీపేటలో అలంకరణలో శ్రీఅష్టలక్ష్మి అమ్మవారు



బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో పూల అలంకరణలో అమ్మవారు

వరాలమ్మకు వందనం

శ్రావణ మాసంలో పౌర్ణమి తిథికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వత్రం నోచుకోవడానికి ప్రసిద్ధమైన రోజు. దీని కోసం ముత్తైదువులు ఆశగా ఎదురుచూస్తారు. కోరిన కోర్కెలు తీర్చే వరాలమ్మకు శ్రద్ధగా వ్రతాన్ని ఆచరించి, వాయినం ఇచ్చుకుంటే శుభప్రదం అని వారి ఆశ. అలాంటి పర్వదినమైన రెండవ శుక్రవారం సందర్భంగా గుంటూరు దేవాలయాల్లో వ్రతాన్ని ఆచరించారు. శ్రీసూక్తంలో చెప్పినట్లుగా 'చన్ద్రాం ప్రభాసాం యశసా జ్వలంతీం.. అలక్ష్మీర్మే నశ్యతాన్త్వాం వృణే' అంటూ పూజలు చేశారు. ప్రత్యేక అలంకారంతో మూలవిరాట్‌లు కనువిందు చేశాయి. ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

-సాక్షి ఫొటోగ్రాఫర్, గుంటూరు



బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో వ్రతం చేస్తున్న మహిళలు

మార్కెట్ షాపుల వేలం జరిగేనా?

- కొల్లి శారద మార్కెట్ చుట్టూ కుళ్లు రాజకీయాలు
- షాపులు దక్కించుకునేందుకు ప్రస్తుత లీజుదారుల కుట్ర
- వేలం ఆపేందుకు ప్రయత్నాలు
- మున్సిపల్ మంత్రి ద్వారా కమిషనర్‌కు ఫోన్

ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు 81 షాపులకు వేలం సన్నాహాలు



కొల్లి శారద మార్కెట్‌లోని షాపులు

సాక్షి ప్రతినిధి,గుంటూరు/నెహ్రూనగర్: గుంటూరు నగరపాలక సంస్థకు చెందిన కొల్లి శారద మార్కెట్ చుట్టూ కుళ్లు రాజకీయాలు అలుముకున్నాయి. అక్కడి షాపులకు ఈ నెల 12, 13, 14వ తేదీల్లో వేలం నిర్వహించేందుకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. మరోవైపు ఈ వేలం ఆపేందుకు ఎమ్మెల్యేతోపాటు పాలకులు కుట్రలు పన్నుతున్నారు. ఎలాగైనా వేలం నిలిపివేసి చేసి గతంలో ఉన్న లీజులదారులకే గంపగుత్తగా కట్టబెట్టేందుకు ఓ ప్రజాప్రతినిధి కుట్ర చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.

మంత్రి ఫోన్.. ఆగిన వేలం?

1999లో కొల్లి శారద మార్కెట్‌లో 88 షాపులను నగరపాలక సంస్థ నిర్మించింది. 25 ఏళ్ల లీజు గడువుతో షాపులను కొంతమంది దక్కించుకున్నారు. వీటి గడువు గత ఏడాది మే 31తో ముగిసింది. అప్పటి నుంచి షాపులను స్వాధీనం చేసుకోనివ్వకుండా లీజుదారులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. అక్కడ స్టే రావడం, కార్పొరేషన్ అధికారులు కౌంటర్ దాఖలు చేయడం జరిగింది. చివరకు హైకోర్టు గత నెల షాపులకు వేలం నిర్వహించాలని, ప్రస్తుత లీజుదారుల నుంచి స్వాధీనం చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీంతో నగర పాలక సంస్థ రెవెన్యూ అధికారులు ఈ నెల 12, 13, 14వ తేదీల్లో 81 షాపులకు (మిగిలిన ఏడు షాపులు కొన్ని పాడైపోయాయి, మరికొన్ని లీజు గడువు పూర్తి కానివి) వేలం నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. అయితే వేలం నిర్వహించకుండా లీజు దారులు అన్ని మార్గాలు వెతుకుతున్నారు. వీరంతా తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ వద్దకు వెళ్లి మున్సిపల్ శాఖ మంత్రి ద్వారా కమిషనర్‌కు ఫోన్ చేయించినట్లు సమాచారం. దీంతో కమిషనర్ వెనక్కి తగ్గినట్లు చెబుతున్నారు.

ఎస్సీ, ఎస్టీలకు ఏ విధంగా కేటాయిస్తారు?

81 షాపులకు వేలం నిర్వహిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్ కచ్చితంగా కల్పించాలి. వీటిల్లో ఎస్సీలకు 12, ఎస్టీలకు 5, బీసీలకు 4, దివ్యాంగులకు 2 షాపులు చొప్పున రిజర్వేషన్ కల్పిస్తూ వేలం నిర్వహణకు నోటిఫికేషన్ ఈ నెల 2వ తేదీన విడుదల చేశారు. అయితే సదరు షాపుల్లో ఎస్సీ, ఎస్టీలకు ఏ విధంగా షాపులు కేటాయిస్తారంటూ లీజు దారులు, పాలకులు కమిషనర్‌ను ప్రశ్నించినట్లు సమాచారం. ఎలాగైనా వేలం నిలిపేందుకు లీజు దారులు కుట్రలు పన్నుతున్నారు.

కార్పొరేషన్ ఆదాయానికి రూ. కోట్లలో గండి

81 షాపులకు వేలం నిర్వహిస్తే ఒక్కో షాపుకు బహిరంగ మార్కెట్‌లో నెలకు అద్దె రూ.25 వేల నుంచి రూ. 30 వేల వరకు వెళ్లే అవకాశం ఉంది. గుడ్‌విల్ కింద కొంత మొత్తం కట్టాల్సి ఉంటుంది. ఇలా ఏడాదికి కార్పొరేషన్‌కు ఆదాయం రూ. కోట్లలో సమకూరనుంది. అయితే తక్కువ రేటుకే దక్కించుకునేందుకు లీజుదారులు పావులు కదుపుతున్నారు. తిరిగి పాత లీజుదారులకు కట్టబెట్టేందుకు ఒక్కో షాపునకు రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకూ ముట్టచెప్పేందుకు సిద్ధం చేసుకున్నట్టు సమాచారం.

స్వాతంత్య్ర దినోత్సవ ఏర్పాట్లు పరిశీలన



నగరంపాలెం: ఈనెల 15న స్వాతంత్య్ర దినోత్సవం దృష్ట్యా నగరంపాలెం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌ను జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. వేడుకల సందర్భంగా పోలీస్ బలగాలు నిర్వహించే కవాతు, ప్రముఖులు, ఔత్సాహికుల గ్యాలరీలు, ఆయా ప్రభుత్వ శాఖల ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటయ్యే ప్రదేశాలను నిశితంగా పరిశీలించారు. తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఏఎస్పీ (ఏఆర్) హనుమంతు, డీఎస్పీలు అరవింద్ (పశ్చిమ సబ్ డివిజన్), ఏడుకొండలరెడ్డి (ఏఆర్), ఎస్‌బీ సీఐ అలహరి శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

కనులు కాయలు కాచే..!

ఆర్డీ కోసం ఎదురు చూపులు

- వైద్య ఆరోగ్య శాఖ రీజనల్ డైరెక్టర్ పోస్టు ఖాళీ
- ఆర్డీని ప్రభుత్వానికి సరెండర్ చేసిన అధికారులు
- కొత్త ఆర్డీని నియమించకపోవడంతో కష్టాలు
- ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల వైద్య ఉద్యోగుల ఇబ్బందులు



గుంటూరులో ఆర్డీ కార్యాలయం

గుంటూరు మెడికల్: వైద్య ఆరోగ్య శాఖలో మూడు జిల్లాల ఉద్యోగులకు కీలకమైన అధికారి పోస్టు ఖాళీగా ఉండటంతో ఫోకల్ జోన్‌గా ఉన్న గుంటూరు కార్యాలయం చుట్టూ ఉద్యోగులు ప్రదక్షిణలు చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులకు పదోన్నతులు, బదిలీలు, సెలవులు మంజూరు, ఇతర ఉద్యోగ కార్యకలాపాల బాధ్యతలన్నీ గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని మెడికల్ అండ్ హెల్త్ రీజనల్ డైరెక్టర్ (ఆర్డీ) పర్యవేక్షిస్తారు. ఆర్డీ సంతకం లేకుండా ఉమ్మడి మూడు జిల్లాల ఉద్యోగుల ఫైల్స్ ఒక అంగుళం కూడా ముందుకు వెళ్లవు. అలాంటి కీలక రీజనల్ డైరెక్టర్‌ను గతనెల ప్రభుత్వానికి సరెండర్ చేశారు. ఆ స్థానంలో నూతనంగా ఎవరిని నియమించలేదు. కనీసం ఇన్‌చార్జి బాధ్యతలు కూడా అప్పగించలేదు. దీంతో ఎవరు వస్తారు, ఎప్పుడు వస్తారనే విషయం తెలియక మూడు జిల్లాలకు చెందిన వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు ప్రదక్షిణలు చేస్తున్నారు. కొంత మంది ప్రమోషన్లు, మరికొంత మంది సెలవు మంజూరు జాప్యం అవుతుందంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తరచుగా సెలవులు... ఫైల్స్ పెండింగ్

గుంటూరు ఆర్డీగా డాక్టర్ కె.సుచిత్ర గత ఏడాది ఆగస్టులో బాధ్యతలు స్వీకరించారు. నాటి నుంచి అనారోగ్య కారణంతో తరచూ సెలవులు పెట్టేవారు. నెలల తరబడి సెలవులు పెట్టడం, ఒక్కోసారి కార్యాలయానికి వచ్చినప్పటికీ అనారోగ్య కారణంతో ఫైల్స్‌పై సంతకాలు పెట్టకుండా కూర్చుండిపోవడం వల్ల మూడు జిల్లాలకు చెందిన ఉద్యోగులు తమ ఫైల్స్ పెండింగ్ ఉంటున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కోర్టు ఫైల్స్‌కు సంబంధించి కూడా సంతకాలు చేయడంలో జాప్యం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆర్డీ కార్యాలయం ఉద్యోగులు, అధికారులు, అందరూ మూకుమ్మడిగా రాష్ట్ర ఉన్నతాధికారులకు ఆర్డీని మార్చాలని లిఖిత పూర్వకంగా కోరారు. తరచూ తమపై దాడి చేసిందంటూ ఉద్యోగులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆర్డీ కూడా తనకు కార్యాలయంలో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని, ఉద్యోగులు తనపై దాడి చేస్తున్నారంటూ ఫిర్యాదు చేశారు. గత నెలలో రెండు వారాల పాటు సెలవు పెట్టిన ఆర్డీని రాష్ట్ర ఉన్నతాధికారులు సరెండర్ చేశారు. దీంతో ఈ నెల 1 నుంచి ఆర్డీ కార్యాలయంలో ఫైల్స్‌పై సంతకాల కోసం ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు.

2,500 మందికి పైగా ఉద్యోగులు

ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఆర్డీ కార్యాలయం పరిధిలో 2,500 మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. స్టాఫ్ నర్సులు, హెడ్‌నర్సులు, గ్రేడ్–2 నర్సింగ్ సూపరింటెండెంట్‌లు, మల్టీపర్పస్ హెల్త్ సూపర్‌వైజర్లు, ఎంపీహెచ్‌ఈఓలు, సీహెచ్‌ఓలు, రేడియోగ్రాఫర్లు, ఫార్మాశిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, సీనియర్ అసిస్టెంట్లు, ఆఫీస్ సూపరింటెండెంట్‌లు, ఇలా పలు కేడర్లకు చెందిన పారా మెడికల్, మినిస్టీరియల్ ఉద్యోగులు ఆర్డీ కార్యాలయం పరిధిలో ఉన్నారు. వీరిలో 25 కేడర్లకు చెందిన ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించిన ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయి. పలువురు ఉద్యోగులకు వ్యక్తిగత, మెడికల్ సెలవులు, ఇంక్రిమెంట్లు, ఇతర అలవెన్సులకు సంబంధించిన ఫైల్స్ వందకు పైగా పెండింగ్‌లో ఉన్నాయి. కోర్టు ఫైల్స్‌ది అదే పరిస్థితి.

ఇన్‌చార్జి నియామకంపై జాప్యం

గతంలో రెగ్యులర్ ఆర్డీ దీర్ఘకాలిక సెలవులో వెళ్లినా, పదవీ విరమణ చేసినా, బదిలీ అయినా, మరో రెగ్యులర్ ఆర్డీ విధుల్లో చేరే వరకు తాత్కాలికంగా వేరొకరిని నియమించే వారు.. తాత్కాలిక, ఆర్డీని ఎఫ్ఏసీ హోదాలో నియమించేందుకు ఏమైనా ఆటంకాలు ఏర్పడితే ఆర్డీ పోస్టు ఖాళీగా ఉండకుండా, కనీసం గుంటూరు డీఎంహెచ్ఓను ఇన్‌చార్జి ఆర్డీగా నియమించి, ఆర్డీ కార్యాలయం కార్యకలాపాలు సజావుగా జరిగేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకునేవారు. నేడు వీటిల్లో ఏ ఒక్కటి జరగకపోవడం, కనీసం ఆర్డీ కార్యాలయానికి అధికారిని కూడా నియమించకపోవడంతో ఉద్యోగులకు ఎదురు చూపులు తప్పడం లేదు. రాష్ట్ర ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి ఇన్‌చార్జి ఆర్డీని నియమించి ఫైల్స్ పెండింగ్ లేకుండా చూడాలని పలువురు బాధితులు కోరుతున్నారు.

రాజధాని రైతులకు పెండింగ్ కౌలు నగదు చెల్లింపు

సాక్షి చొరవను ప్రశంసించిన పలువురు రైతులు

సాక్షి ఎఫెక్ట్

తాడికొండ: గత నెల 29వ తేదీన సాక్షిలో ప్రచురితమైన 'రాజధాని రైతులకు శఠగోపం' కథనానికి అధికారులు స్పందించారు. మంత్రి నారాయణ సైతం ప్రకటనలో జారీ చేయడంతో స్పందించిన సీఆర్డీఏ అధికారులు ఎట్టకేలకు కౌలు పెండింగ్ ఉన్న రైతుల జాబితాను సరిచేసి అధిక శాతం మందికి శుక్రవారం నగదు జమ చేశారు. పెండింగ్‌లో పడి తమను పట్టించుకునే నాథుడు లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు తమవంతు సహకారం అందించిన సాక్షి చొరవను ఈ సందర్భంగా పలువురు రైతులు ప్రశంసించారు. పనుల్లేక ఇంటి వద్దే ఉంటున్న తమకు కౌలు చెల్లింపులు లేకపోవడంతో నానా ఇబ్బందులు పడ్డామని, ఎట్టకేలకు నగదు జమ కావడంతో కొంతమేర ఇబ్బందులు తొలగనున్నాయని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వైభవంగా వీర్ల అంకాలమ్మ బోనాల ఉత్సవం

కారెంపూడి: పల్నాటి రణ క్షేత్రంలో అంకాలమ్మ బోనాల ఉత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. పల్నాటి ప్రజల ఆరాధ్య దేవతకు వేలాదిగా ప్రజలు నీరాజనాలు పట్టారు. శ్రావణ శుక్రవారం అమ్మవారిని ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పెద్ద కాపులు బొమ్మిన శ్రీనివాసరావు, బొమ్మిన కొండలరావు(కొండ) కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆ తర్వాత సాయంత్రం వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. కుంకుమ బండ్లు కట్టి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. చెన్నకేశవస్వామి సన్నిధిలో ఉన్న బ్రహ్మనాయుడు ఆయుధం నృసింహకుంతాన్ని అమ్మవారి సన్నిధిలో నిలిపి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహించారు. పల్నాటి వీరాచార పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ, విశ్రాంత డీటీ యడ్ల రామకృష్ణారావు, వైస్ ఎంపీపీ బొమ్మిన అల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతో 'స్టేడియం' ఎన్నికలు రద్దు

టీడీపీలో వర్గపోరుతో రచ్చరచ్చ

సాక్షి ప్రతినిధి, గుంటూరు : తమ ప్యానల్ ఓడిపోతుందనే భయంతో గుంటూరులోని ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గ ఎన్నికలను మేయర్ రద్దు చేశారు. ఈ ఎన్నికల్లో పలువురు పోటీ పడగా, పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి ఒక వర్గం, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, మేయర్ కోవెలమూడి రవీంద్ర మరో వర్గంగా చీలిపోయిన సంగతి తెలిసిందే. దీంతో కార్యదర్శి, కోశాధికారితో పాటు ఈసీ సభ్యులకు పోటీ ఏర్పడింది. ఎంత నచ్చచెప్పినా ఇరువర్గాలు వినకపోవడంతో పోటీ అనివార్యమైంది. ఈ నెల 18న ఎన్నికలు జరగాల్సి ఉంది. పోటీలో ఉన్న సభ్యులు ప్రచారం కూడా చేసుకుంటున్నారు. అయితే పోటీ జరిగితే పార్టీకి నష్టం వాటిల్లుతుందని టీడీపీ నేత, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. మరోవైపు మేయర్ ప్రతిపాదించిన ప్యానల్‌కు ఓటమి భయం పట్టుకోవడంతో ఎన్నికలను రద్దు చేయించారు. పరిపాలనా కారణాల దృష్ట్యా ఎన్నికలు నిలిపివేసినట్టు ఎన్టీఆర్ స్టేడియం పాలక వర్గ ఎన్నికల నిర్వహణ అధికారి డి. శ్రీనివాసరావు శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్‌పూల్ సొసైటీ ఎక్స్ అఫీషియో చైర్మన్ అయిన నగర మేయర్ ఆదేశాల మేరకు, ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్‌పూల్ సొసైటీకి ఎన్నికల షెడ్యూలు ప్రకారం ఈ నెల18న జరగాల్సిన ఎన్నికలను రద్దు చేశారు. ఎన్నికలు మళ్లీ ఎప్పుడు నిర్వహించేది చెబుతామన్నారు. నామినేషన్ల ఉపసంహరణ పూర్తయి ఎన్నికలు జరగాల్సిన తరుణంలో రద్దు చేయడంపై పోటీదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా తెలుగు దేశం హయాంలోనే ఇలా రద్దు చేశారని గుర్తు చేస్తున్నారు.



వాణిజ్యం

నిమ్మకాయల ధరలు

గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్‌యార్డులో శుక్రవారం నిమ్మకాయల క్వింటా ధర

కనిష్ఠం : రూ. 1,500 గరిష్ఠం : రూ. 2,400

మోడల్ ధర రూ. 1,900

క్లుప్తంగా

విజ్ఞాన్ వర్సిటీ - ఐఐటీ హైదరాబాద్‌ల మధ్య ఒప్పందం



చేబ్రోలు: గుంటూరు జిల్లా వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ–హైదరాబాద్‌లోని ఐఐటీ హైదరాబాద్‌ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని వర్సిటీ వైస్ చాన్సలర్ పి.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐఐటీ – హైదరాబాద్‌లోని స్పాన్సర్డ్ కన్సల్టెన్సీ అండ్ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ జి. నరహరిశాస్త్రితో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వల్ల ఉమ్మడిగా పరిశోధనలు చేయడంతో పాటు డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లను సులభతరం చేయవచ్చునన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఉమ్మడి శిక్షణ కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు , ఇండస్ట్రీ–అకాడెమియా ఇంటరాక్షన్స్‌ను నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఐఐటీ–హైదరాబాద్‌లోని స్పాన్సర్డ్ కన్సల్టెన్సీ అండ్ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ జి. నరహరి శాస్త్రి మాట్లాడుతూ విజ్ఞాన్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదునివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఐఐటీ–హైదరాబాద్ బయో టెక్నాలజీ అధ్యాపక బృందం, విజ్ఞాన్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ పీఎంవీ రావు, డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇక సెలవు !

- కాల గర్భంలోకి శంకర్ విలాస్ ఆర్వోబీ
- నేటి నుంచి కూల్చివేత పనులు ప్రారంభం
- ఏడు దశాబ్దాలుగా వారధిగా నిలిచి.. గుంటూరు ప్రజలకు సేవలు





శంకర్ విలాస్ పై ఓవర్ బ్రిడ్జి

గుంటూరు ఎడ్యుకేషన్ : గుంటూరు నగరానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన శంకర్ విలాస్ ఆర్వోబీ ఇక చరిత్రగా మిగిలిపోనుంది. 70 ఏళ్ల పాటు ప్రజా రవాణాలో కీలకపాత్ర పోషించిన బ్రిడ్జి శాశ్వతంగా కనుమరుగు కానుంది. పెరుగుతున్న ప్రజా రవాణా అవసరాలకు అనుగుణంగా శంకర్‌విలాస్ ఆర్వోబీ స్థానంలో నాలుగు లైన్లతో నూతన ఆర్వోబీని నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించిన ప్రభుత్వం గత రెండు నెలలుగా భారీ వాహనాలను దారి మళ్లింపు చేసింది. లారీలు, బస్సులను శంకర్‌విలాస్ ఆర్వోబీ పైకి వెళ్లకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లిస్తున్నారు. ఈ విధంగా గత నెల రోజులకు పైబడి బ్రిడ్జిపై బైక్‌లు, కార్లు, ఆటోలు మినహా ఇతర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. రెండు వైపులా పిల్లర్ల నిర్మాణాలు చేపట్టడంతో ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోల రాకపోకలు సాగిస్తుండగా, నిర్మాణ పనుల్లో భాగంగా శనివారం నుంచి అన్ని వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రకటించారు. దీంతో ఇక శంకర్‌విలాస్ ఆర్వోబీ కనుమరుగు కానుంది. 70 ఏళ్ల పాటు సేవలందించిన మహా నిర్మాణం ఇక చరిత్రగా మిగిలిపోనుంది.

గుంటూరుకు ప్రత్యేక గుర్తింపు

గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలకు అనుసంధానంగా ఉన్న శంకర్‌విలాస్ బ్రిడ్జి ఒక ప్రత్యేకత సంతరించుకుంది. గుంటూరు నగరంలో ముఖ్యమైన కూడలిగా మారడంతో పాటు 10 లక్షలకు పైగా జనాభా ఉన్న గుంటూరు నగరంలో ప్రతి ఒక్కరు రోజులో ఒక్కసారి కచ్చితంగా తలచుకునే అత్యంత కీలకమైన ప్రాంతంగా మారింది. విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగస్తులు, వ్యాపారుల నిత్య జీవితంలో అంతర్భాగమై సేవలు అందించిన శంకర్ విలాస్ నగర ప్రజల జీవితాల్లో ఒక భాగమైంది.

శంకర్ విలాస్ ఆర్వోబీ చరిత్ర

నగరానికి నడిబొడ్డున కోస్తా జిల్లాల ప్రజలందరికీ వైద్య సేవలు అందించేందుకు బ్రిటీషు పాలకులు 1848లో 11 ఎకరాల విస్తీర్ణంలో జీజీహెచ్‌ను నిర్మించారు. తరువాత కాలంలో దానికి అనుబంధంగా 1946లో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రారంభమైంది. నిత్యం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లే ప్రజలు, ఇప్పటి బ్రిడ్జి స్థానంలో ఉన్న రైల్వే గేటు వల్ల ప్రాణాలు కోల్పోయే పరిస్థితి నెలకొనడంతో దీనిని గమనించిన స్వాతంత్ర్య సమరయోధుడు, నాటి మునిసిపల్ చైర్‌పర్సన్ నడింపల్లి నరసింహారావు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 1958లో శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మించారు. తద్వారా ప్రజల ఇక్కట్లను తొలగించి, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.

అస్సెస్మెంట్ బుక్స్ తొలగించాలి

ఏపీటీఎఫ్ గుంటూరు జిల్లా శాఖ డిమాండ్



డీఈవో రేణుకకు వినతి పత్రం సమర్పిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

గుంటూరు ఎడ్యుకేషన్: ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా ప్రవేశపెట్టిన అస్సెస్మెంట్ బుక్స్ వల్ల విద్యార్థులకు స్వయం ఆలోచన, సృజనాత్మకత లేకుండా చేసి, ఉపాధ్యాయులకు అసౌకర్యంతో తీవ్ర ఒత్తిడికి గురిచేస్తాయని, వాటిని తొలగించి పూర్వ పద్ధతిలోనే పరీక్షల విధానం ఉండాలని ఏపీటీఎఫ్ గుంటూరు జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.బసవలింగారావు, మహమ్మద్ ఖలీద్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అస్సెస్మెంట్ బుక్స్‌తో జరిగే నష్టాలను తెలుపుతూ, పూర్వ విధానంలో పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని శుక్రవారం గుంటూరు డీఈఓ సీవీ రేణుకకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కె.బసవలింగారావు మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన అస్సెస్మెంట్ బుక్స్‌లో నాలుగు ఫార్మేటివ్ అస్సెస్మెంట్ పరీక్షలు, రెండు సమ్మేటివ్ అస్సెస్మెంట్ పరీక్షలు నిర్వహించి వాటి సమాధానాలు అన్నీ ఒకే బుక్ లోనే రాయాలని, తద్వారా పునరావృతం అయిన ప్రశ్నకు జవాబు అదే బుక్‌లో ఉండటం వల్ల విద్యార్థులు చూసిరాత విధానానికి అలవాటు పడతారన్నారు. విద్యార్థులు చదవకుండా సొంత ఆలోచన, సృజనాత్మకత కోల్పోతారన్నారు. మొత్తంగా విద్యార్థులకు చూసి రాత విధానానికి దారితీస్తాయని తెలిపారు. పూర్వ పద్ధతిలో పేపర్ల పై జవాబులు రాస్తే, జవాబు పత్రాలను ఉపాధ్యాయులు ఇంటికి తీసుకెళ్లి దిద్దేందుకు అనుకూలంగా ఉంటాయన్నారు. అంతే కాకుండా పరీక్షల అనంతరం సెలవులు వచ్చినప్పుడు మొత్తం బండిల్స్ ఒకేసారి ఇంటివద్ద దిద్దుకుని మరునాడు విద్యార్థుల పరిశీలనకు అందజేసేవారమన్నారు. నూతన అస్సెస్మెంట్ బుక్స్‌తో ఇంటికి తీసుకెళ్లే సౌకర్యాన్ని కోల్పోయామన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల జవాబులకు ప్రతి స్పందనలను అస్సెస్మెంట్ బుక్ లోనే తెలపాలని చెప్పడం ఏమాత్రం ఉపయోగం లేకుండా ఉపాధ్యాయులకు అదనపు పనితో ఏకాగ్రత దెబ్బతిని ఒత్తిడికి గురై బోధనపై ప్రభావం చూపుతుందన్నారు. డీఈఓని కలసిన వారిలో ఏపీటీఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు జి.దాస్, పి.నాగశివన్నారాయణ, ఎస్ఎస్ఎన్ మూర్తి, వి.శివరామకృష్ణ, జహంగీర్, టి.భాస్కర్, మాలకొండయ్య, కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

బాలికపై లైంగిక దాడి

నిడమర్రు(మంగళగిరి): మండలంలోని నిడమర్రు గ్రామంలోని ఓ మైనర్ బాలికపై యువకుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. శుక్రవారం రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు నిడమర్రు టిడ్కో ఇంటిలో ఉంటున్న మైనర్ బాలికపై ఎదురింటిలో ఉండే రావూరి కోటేశ్వరరావు కుమారుడు లైంగిక దాడి చేశాడు. విషయాన్ని బాలిక కుటుంబ సభ్యులకు చెప్పడంతో పారిపోతున్న యువకుడిని నిడమర్రు–చినకాకాని మధ్య గమ్ము ఫ్యాక్టరీ వద్ద పట్టుకుని దేహశుద్ధి చేసి రూరల్ పోలీసులకు అప్పగించారు. బాలికను ఆసుపత్రికి తరలించి యువకుడు ఇంద్రను అరెస్ట్ చేసి పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బిహార్‌లో ఎస్ఐఆర్‌ను వ్యతిరేకించండి

- మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు
- గుంటూరులో నిరసన



అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు

లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్) : కేంద్ర ఎన్నికల సంఘం అప్రజాస్వామికంగా బిహార్‌లో నిర్వహిస్తున్న ఎస్.ఐ.ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)ను ప్రజాస్వామికవాదులు అంతా వ్యతిరేకించాలని, ఇది కేవలం బిహార్ రాష్ట్రానికే పరిమితం కాదని, దేశవ్యాప్తంగా ఈ ప్రక్రియను నిర్వహించి బీజేపీకి వ్యతిరేకంగా ఓటు వేసే వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించే కుట్రలో భాగమని శాసన మండలి మాజీ సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. గుంటూరు అంబేద్కర్ సెంటర్ (లాడ్జి సెంటర్)లో కేంద్ర ఎన్నికల సంఘం బిహార్‌లో నిర్వహిస్తున్న ఎస్.ఐ.ఆర్‌కు వ్యతిరేకంగా సీపీఐ(యం) ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ 2024 ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో గెలవకపోవటంతో బిహార్ రాష్ట్రంలో ఎలాగైనా తమ అధికారాన్ని నిలబెట్టుకోవాలని అక్రమ పద్ధతులకు ఒడికట్టిందని విమర్శించారు. ఓటర్లు నమోదు చేసుకునేందుకు ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, ఓటరు కార్డులు గుర్తింపు కార్డులుగా చూపించవచ్చని, కానీ బిహార్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియలో ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు తాత, ముత్తాతల నాటి గుర్తింపు కావాలని ఎన్నికల సంఘం చెపుతుందని, ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘాన్ని పావుగా వాడుకొని అప్రజాస్వామిక పద్ధతుల్లో ప్రధానంగా వలస కార్మికులు, మైనార్టీల సుమారు 70 లక్షల ఓట్లు తొలగించారన్నారు. ఇది కేవలం ఒక్క బిహార్ రాష్ట్రానికే పరిమితం కాదని, దేశం మొత్తం ఈ పద్ధతిని అనుసరిస్తారని, దీనిని ప్రజాస్వామికవాదులు, ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

పార్టీ నగర కార్యదర్శి కె. నళినీకాంత్, ప్రత్యేక హోదా సాధనా సమితి నాయకులు అవధానుల హరి, సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, వ్యవసాయ శాస్త్రవేత్త, ప్రొఫెసర్ ఎన్. వేణుగోపాలరావు, రేట్ పేయర్స్ అసోసియేషన్ నాయకులు సదాశివరావు, సీపీఎం జిల్లా, నగర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

యాసిడ్ లోడ్‌తో వెళ్తున్న ట్రక్ ఆటో బోల్తా

మహిళ దుర్మరణం



ఘటనాస్థలంలో యాసిడ్‌ను శుభ్రం చేస్తున్న ఫైర్ సిబ్బంది

హనుమాన్‌జంక్షన్ రూరల్: చెన్నై–కోల్‌కతా జాతీయ రహదారిపై హనుమాన్‌జంక్షన్ బైపాస్‌రోడ్డులో యాసిడ్ లోడుతో వెళ్తున్న ట్రక్ ఆటో బోల్తా కొట్టిన ఘటనలో ఓ మహిళ దుర్మరణం చెందింది. గుంటూరుకు చెందిన ఆటోడ్రైవర్ షేక్ అల్లాభక్షు శుక్రవారం యాసిడ్ లోడుతో ఏలూరు బయలుదేరాడు. తోడుగా ఉంటుందని తన భార్య షేక్ షంషాద్ (47)ను వెంట తీసుకెళ్లాడు. హనుమాన్‌జంక్షన్ బైపాస్ రోడ్డు వద్దకు రాగానే ట్రక్కు ఆటో ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా కొట్టింది. దీంతో డ్రైవర్ క్యాబిన్‌లో ఉన్న షంషాద్ రోడ్డుపైకి పడిపోయింది. ట్రక్కులో ఉన్న యాసిడ్ డ్రమ్ములు కిందకు ఒరిగి షంషాద్‌పై యాసిడ్ పడటంతో అక్కడికక్కడే మృతి చెందింది. అలాభక్షు కంటిలో యాసిడ్ పడటంతో పాటుగా శరీరంపై పలుచోట్ల గాయాలయ్యాయి. రహదారిపై యాసిడ్ పడి ప్రమాదకరంగా మారడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న హనుమాన్‌జంక్షన్ ఫైర్ ఆఫీసర్ వి.అమరేశ్వరరావు సిబ్బందితో రహదారిపై పడిన యాసిడ్‌ను శుభ్రం చేయించారు. క్రేన్ సాయంతో ట్రక్కు ఆటోను రహదారిపై నుంచి పక్కకు తొలగించారు. ఘటనపై పెదపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆటోడ్రైవర్ షేక్ అల్లాభక్షును చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించగా, అక్కడి వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. షంషాద్ మృతదేహానికి ఏలూరు ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు.

'క్విట్ కార్పొరేట్' పేరుతో నిరసన

- 13న గుంటూరు లాడ్జి సెంటర్‌లో కార్యక్రమం
- రైతు, కార్మిక సంఘాల పిలుపు

లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్) : ఆ నాడు బ్రిటిష్ వారిని తరిమికొట్టడానికి క్విట్ ఇండియా ఉద్యమం చేపట్టడం జరిగిందని, నేడు వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పటాన్ని వ్యతిరేకిస్తూ 'క్విట్ కార్పొరేట్–క్విట్ మోదీ' అనే నినాదంతో ఈ నెల13 తేదీన గుంటూరులోని లాడ్జి సెంటర్‌లో నిరసన కార్యక్రమం జరుగుతుందని రైతు సంఘ జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, వ్యవసాయ విశ్రాంత శాస్త్రవేత్త వేణుగోపాలరావు వెల్లడించారు. గుంటూరు బ్రాడీపేటలోని పీఎల్‌రావు భవన్‌లో శుక్రవారం అఖిల పక్ష రైతు కార్మిక సంఘాల సమావేశం పాటిబండ్ల కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ రైతాంగానికి నష్టం చేసే మార్కెట్ చట్టం రద్దు చేయించాలని, అందుకు రైతాంగాన్ని కదిలించాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా ఈ నెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు గుంటూరు లాడ్జి సెంటర్లో నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు మన్నవ హరిప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎం. హనుమంతరావు ,ఏ. అరుణ్ కుమార్ , కౌలు రైతు సంఘం నాయకులు పాశం రామారావు, బి.రామకృష్ణ. కె.జగన్నాథం కే.విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సిబ్బందిపై దాడి కేసులో ముగ్గురు అరెస్ట్

చిలకలూరిపేటటౌన్: పట్టణంలోని గుండయ్యతోటలో రెవెన్యూ ఉద్యోగులపై దాడి చేసిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. అర్బన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...డిప్యూటీ తహసీల్దార్ ఆదేశాల మేరకు ఈనెల ఆరో తేదీన పసుమర్రు సచివాలయం–1 సర్వేయర్ విద్యాసాగర్, వీఆర్వో కె చంద్రశేఖర్, వీఆర్ఏ ఆశీర్వాదం తమ పరిధిలోని సర్వే నంబర్లు 803, 807లో స్థితిగతులు పరిశీలించేందుకు వెళ్లి సదరు భూమికి సంబంధించిన ఫొటోలు తీస్తుండగా, అక్కడే నివాసం ఉంటున్న సీహెచ్ శ్రీనివాసరావు, అతని ఇద్దరు కుమారులు ఎందుకని ప్రశ్నించగా వారిమధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో ఉద్యోగులపై ఘర్షణకు దిగిన ముగ్గురిని శుక్రవారం అరెస్ట్ చేసి కోర్టు హాజరుపరిచినట్లు సీఐ పి. రమేష్ తెలిపారు.

ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్

పెదకాకాని: శివాలయం ధర్మకర్తల మండలి నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ గోగినేని లీలాకుమార్ తెలిపారు. గుంటూరు జిల్లా పెదకాకానిలోని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి నియామకం కోసం ఏడాది కాలంగా తెలుగు తమ్ముళ్లతో పాటు జనసేన, బీజేపీలకు చెందిన ఆశావహులు ఎదురు చూస్తున్నారు. ప్రధానంగా చైర్మన్ పీఠం కోసం పోటీ పడుతున్నారు. ఈ తరుణంలో ఆలయ పాలకవర్గం నియామకం ప్రకటన ఆసక్తిగా మారింది. ప్రకటన వెలువడిన 20 రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆలయ డీసీ గోగినేని లీలాకుమార్ తెలిపారు. దరఖాస్తులను ఆలయ పని వేళల్లో ఉచితంగా పొందవచ్చన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుడు మస్తాన్‌రెడ్డి సస్పెన్షన్

గుంటూరు ఎడ్యుకేషన్: పెదకాకాని మండలం నంబూరు జెడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పి. మస్తాన్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. వెనిగండ్ల జెడ్పీ హైస్కూల్లో పని చేస్తున్న సమయంలో ఎన్‌సీసీ క్యాడెట్ల సామగ్రి, నిధులను స్వాహా చేశారనే ఆరోపణలపై మస్తాన్‌రెడ్డిపై ఉప విద్యాశాఖాధికారితో విచారణ జరిపించారు. తాజాగా డీవైఈవో సమర్పించిన నివేదిక ఆధారంగా ఆరోపణలు రుజువు కావడంతో ప్రస్తుతం నంబూరు జెడ్పీ హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పి. మస్తాన్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్లు డీఈవో రేణుక తెలిపారు.

తపాలా శాఖలో కమిషన్ ఏజెంట్ల నియామకాలు

నరసరావుపేట టౌన్: నరసరావుపేట పోస్టల్ డివిజన్ పరిధిలో తపాలా జీవిత బీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా పథకాలు కమీషన్ బేసిస్ ఏజెంట్లుగా పనిచేసేందుకు ఆసక్తిగలవారు దరఖాస్తు చేసుకోవాలని డివిజనల్ సూపరింటెండెంట్ మహ్మద్ జాఫర్ సాదిక్ శుక్రవారం తెలిపారు. పదవ తరగతి, ఇంటర్ చదివిన వారు అర్హులన్నారు. ఈ నెల 20వ తేదీ డివిజనల్ పోస్టల్ కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు బయోడేటాతో పాటు ఒరిజనల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. ఎంపికైన అభ్యర్థులు సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.5 వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 94946 42465 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ Direct 10th, 1 సం॥ Inter (All Groups), B.Tech, M.Tech, MBA, MCA, B.Sc, M.Sc, B.A, B.Com. Exams-Sep-2025 (Direct Final Year) 73864 06839

ADMISSIONS

■ Inter పూర్తి చేసిన వారికి సువర్ణ అవకాశం, DMLT,DMPHA Anaesthesia,DMIT, Dialysis, Cath Lab కోర్సులకు అడ్మిషన్స్ జరుగుతున్నవి. M.S.M. College, Guntur. 73867 06839

■ MLT, MPHW (F) వెటర్నరీ కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నవి. (10th పాస్ అయినవారికి) (Placement Asst) ఉచిత హాస్టల్, Buss Pass సౌకర్యము.M.S.M. College, Guntur. 7386706839

REAL ESTATE

HOUSE FOR SALE

■ గుంటూరు జీరో లైన్, నల్లచెరువు, సంపత్ నగర్ వెళ్లే రోడ్డుకు దగ్గరలో బీ.ఫామ్ 78గజాలు కింద డబుల్ బెడ్ రూమ్, పైన రేకులతో రెండు పోర్షన్ ఇల్లు 45లక్షలకు అమ్మబడును. 9959920729

LAND FOR SALE

■ 'మెగా అవకాశం' ఫామ్‌ల్యాండ్ '11సెంట్లు 5 లక్షలు మాత్రమే. 5 నుండి 60 సంవత్సరముల వరకు ఏటా 2 నుండి 5 లక్షల ఆదాయం పొందవచ్చు. ఫోన్: 9133574455

PLOTS FOR SALE

■ చీరాల ఓడరేవు బీచ్ దగ్గర ప్రశాంత వాతావరణంలో ఇల్లు, రిసార్ట్స్, రెస్టారెంట్లు కట్టుకొనుటకు ప్లాట్లు అమ్మబడును. సంప్ర.సె.9948586575

TO-LET

■ గుంటూరు బృందావన్ గార్డెన్స్ మెయిన్ రోడ్, కోస్టల్ బ్యాంక్ పైన 1వ ఫ్లోర్–2000sft ఆఫీసులకు/ కమర్షియల్ పర్పస్ కు మరియు బ్యాచలర్స్ కు రూమ్స్ అద్దెకు కలవు పెల్లార్ సౌకర్యం. 9849094439

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

WANTED

■ తెనాలి లోని ప్రముఖ దంత వైద్యశాలకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. మంచిజీతం. 8106522261, 08644228103 (9am-9pm)

■ లక్ష్మీ సర్జికల్ షాపులో పనిచేయుటకు స్త్రీ/పు కావలెను. సర్జికల్ షాపులో పని చేసిన అనుభవం గల వారు కావలెను. జీతం: 20,000. సంప్ర॥ 91105 68544

■ స్వామి వివేకానంద గ్రూపు (VJA) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు 10th చదివిన వర్కర్లు కావలెను. ఫ్రీ+వ+జీ: 18-20 వేలు. ఏజెంట్ల కమీషన్: 5000 ✆ 9602501122, 9573691122

■ ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు మెస్ ఇన్‌చార్జీస్ కావలెను. ఏదైనా స్కూల్ మరియు కాలేజి మెస్‌లలో పనిచేసిన అనుభవం ఉండవలెను. జీతము: 25,000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. పనిచేయు ప్రదేశం: గుంటూరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8978480430

■ డ్రైవర్స్ కావలెను. (డే మరియు నైట్ షిఫ్ట్) ఆటోమేటిక్ మరియు మ్యాన్యువల్ కారు నడిపిన అనుభవం ఉండవలెను. తగిన లైసెన్స్ ఉండాలి. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. అర్హతను బట్టి PF మరియు ESI సదుపాయం కలదు. పనిచేయు స్థలం: గుంటూరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 9248722282

■ లో బడ్జెట్ ప్లాట్లు సేల్ చేయుటకు మార్కెటింగ్ ఆఫీసర్స్, ఎగ్జిక్యూటివ్స్, లేడీ టెలికాలర్స్ కావలెను. రిటైర్డ్ ఉద్యోగస్తులు, గృహిణులు, ఇన్సూరెన్స్ ఏజెంట్స్ కు ప్రాధాన్యత. జీతం / కమీషన్ + ఇన్సెంటివ్స్. శ్రీ మనుధ డెవలపర్స్. గుంటూరు. 7893731464

■ మంగళగిరి తెనాలి ఏరియాలో పురుగు మందు కంపెనీలో పనిచేయుటకు యువకులు కావలెను. అర్హత: డిగ్రీ, జీతం: 15,000+3000. సంప్ర॥ 9121469383

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4 లైన్లు) ప్రతి అదనపు లైను రూ.100 మాత్రమే ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం

ఈ పేపర్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి గుంటూరు 7075167663 7075167541

గమనిక: సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని దీక్షతో పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

यूनियन बैंक Union Bank యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావలసిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 11.09.2025న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 11.09.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): 1) మెస్సర్స్ గోదావరి ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, చిరునామా: APIIC-De-నోటిఫైడ్ ఏరియా, సర్వే నెంబర్లు: 35పి, 36పి, 37పి, 40పి & 42పి లోని ప్లాట్ నెం. 22, APSEZ, లాలంకోడూరు గ్రామం, రాంబిల్లి, అచ్యుతాపురం, విశాఖపట్నం–531011. 2) మెస్సర్స్ గోదావరి ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పుప్పునేని శివ నాగేశ్వరరావు, చిరునామా: # పుప్పునేని సదన్, 50–28–16/1, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం–530013. 3) శ్రీ పుప్పునేని శివ నాగేశ్వరరావు, తండ్రి: శ్రీ పుప్పునేని అబ్బాయ్య, # పుప్పునేని సదన్, 50–28–16/1, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం–530013. (మరియు) శ్రీ పుప్పునేని శివ నాగేశ్వరరావు, తండ్రి: శ్రీ పుప్పునేని అబ్బాయ్య, (మేనేజింగ్ డైరెక్టర్), APIIC-De-నోటిఫైడ్ ఏరియా, సర్వే నెంబర్లు: 35పి, 36పి, 37పి, 40పి & 42పి లోని ప్లాట్ నెం. 22, APSEZ, లాలంకోడూరు గ్రామం, రాంబిల్లి, అచ్యుతాపురం, విశాఖపట్నం–531011. (మరియు) శ్రీ పుప్పునేని శివ నాగేశ్వరరావు, తండ్రి: శ్రీ పుప్పునేని అబ్బాయ్య, డి.నెం. 10–52–12/34, ఫ్లాట్ 5B, ఫేకర్స్ లేఅవుట్, లతా హాస్పిటల్ దగ్గర, వాల్తేరు అప్‌ల్యాండ్స్, విశాఖపట్నం–530003. 4) శ్రీమతి పుప్పునేని లలిత కుమారి, భర్త: శ్రీ పుప్పునేని శివ నాగేశ్వరరావు, # పుప్పునేని సదన్, 50–28–16/1, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం–530013. (మరియు) శ్రీమతి పుప్పునేని లలిత కుమారి, భర్త: శ్రీ పుప్పునేని శివ నాగేశ్వరరావు, APIIC-De-నోటిఫైడ్ ఏరియా, సర్వే నెంబర్లు: 35పి, 36పి, 37పి, 40పి & 42పి లోని ప్లాట్ నెం. 22, APSEZ, లాలంకోడూరు గ్రామం, రాంబిల్లి, అచ్యుతాపురం, విశాఖపట్నం–531011. (మరియు) శ్రీమతి పుప్పునేని లలిత కుమారి, భర్త: శ్రీ పుప్పునేని శివ నాగేశ్వరరావు, డి.నెం. 10–52–12/34, ఫ్లాట్ 5B, ఫేకర్స్ లేఅవుట్, లతా హాస్పిటల్ దగ్గర, వాల్తేరు అప్‌ల్యాండ్స్, విశాఖపట్నం–530003. 5) శ్రీ పుప్పునేని రాజేష్, తండ్రి: శ్రీ పుప్పునేని శివ నాగేశ్వరరావు, # పుప్పునేని సదన్, 50–28–16/1, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం–530013. (మరియు) శ్రీ పుప్పునేని రాజేష్, తండ్రి: శ్రీ పుప్పునేని శివ నాగేశ్వరరావు, M/s. గోదావరి ల్యాబ్స్ ప్రై. లి., APIIC-De-నోటిఫైడ్ ఏరియా, సర్వే నెంబర్లు: 35పి, 36పి, 37పి, 40పి & 42పి లోని ప్లాట్ నెం. 22, APSEZ, లాలంకోడూరు గ్రామం, రాంబిల్లి, అచ్యుతాపురం, విశాఖపట్నం–531011. (మరియు) శ్రీ పుప్పునేని రాజేష్, తండ్రి: శ్రీ పుప్పునేని శివ నాగేశ్వరరావు, డి.నెం. 10–52–12/34, ఫ్లాట్ 5బి, ఫేకర్స్ లేఅవుట్, లతా హాస్పిటల్ దగ్గర, వాల్తేరు అప్‌ల్యాండ్స్, విశాఖపట్నం–530003. 6) శ్రీ జి చంద్ర మౌళి రెడ్డి, #ఫ్లాట్ నెం.401, ప్యాలెస్ హైట్స్, శివాజీ నగర్, కూర్మన్నపాలెం, NH–5 టోల్ గేట్ దగ్గర, వడ్లపూడి, విశాఖపట్నం–530046. (మరియు) శ్రీ జి చంద్ర మౌళి రెడ్డి (డైరెక్టర్), # C/o మెస్సర్స్ గోదావరి ల్యాబ్స్ ప్రై. లి., APIIC-De-నోటిఫైడ్ ఏరియా, సర్వే నెంబర్లు: 35పి, 36పి, 37పి, 40పి & 42పి లోని ప్లాట్ నెం. 22, APSEZ, లాలంకోడూరు (గ్రా), రాంబిల్లి, అచ్యుతాపురం, విశాఖపట్నం. (మరియు) శ్రీ జి చంద్ర మౌళి రెడ్డి, #ఫ్లాట్ నెం.401, ప్యాలెస్ హైట్స్, శివాజీ నగర్, కూర్మన్నపాలెం, NH–5 టోల్ గేట్ దగ్గర, వడ్లపూడి, విశాఖపట్నం–530046. 7) శ్రీ కామవరపు శరత్ కుమార్, # 5–7–15/1, ఫ్లాట్ నెం.101, శ్రీనివాస సదన్, కూకట్‌పల్లి, AP–500072. (మరియు) శ్రీ కామవరపు శరత్ కుమార్ (డైరెక్టర్), # C/o M/s. గోదావరి ల్యాబ్స్ ప్రై. లి., APIIC-De-నోటిఫైడ్ ఏరియా, సర్వే నెంబర్లు: 35పి, 36పి, 37పి, 40పి & 42పి లోని ప్లాట్ నెం. 22, APSEZ, లాలంకోడూరు గ్రామం, రాంబిల్లి, అచ్యుతాపురం, విశాఖపట్నం–531011. (మరియు) శ్రీ కామవరపు శరత్ కుమార్ (డైరెక్టర్), # 5–7–15/1, ఫ్లాట్ నెం.101, శ్రీనివాస సదన్, కూకట్‌పల్లి, AP–500072. 8) శ్రీ పుప్పునేని దినేష్, తండ్రి : శ్రీ పుప్పునేని శివ నాగేశ్వరరావు, # పుప్పునేని సదన్, 50–28–16/1, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం–530013. (మరియు) శ్రీ పుప్పునేని దినేష్, తండ్రి : శ్రీ పుప్పునేని శివ నాగేశ్వరరావు, డి.నెం. 10–52–12/34, ఫ్లాట్ 5B, ఫేకర్స్ లేఅవుట్, లతా హాస్పిటల్ దగ్గర, వాల్తేరు అప్‌ల్యాండ్స్, విశాఖపట్నం–530003. 9) శ్రీ బట్టా వీరయ్య, తండ్రి : శ్రీ బట్టా బ్రహ్మయ్య, # లింగారావు పాలెం, పొన్నూరు, గుంటూరు జిల్లా–522234. 10) శ్రీ త్రినాథ్ కుర్ర, తండ్రి: శ్రీ. కె. శేషయ్య, # ఇంటి నెం.2–2, తెలగాయపాలెం, గరికపాడు, గుంటూరు జిల్లా–522112. 11) శ్రీమతి పి. భ్రమరాంబ, భర్త : శ్రీ పమిడి శివ ప్రసాద్, # 7–10–25/5, పంతులు గారి మేడ, ESI ఆసుపత్రి, పాత గాజువాక, విశాఖపట్నం–530026. (మరియు) శ్రీమతి పి. భ్రమరాంబ, భర్త : శ్రీ పమిడి శివ ప్రసాద్, డి.నెం. 51–1–1, ఫ్లాట్ నెం. 3402, టవర్ ఎ, లాన్సమ్ అట్రిజెన్ టవర్స్, రైతు బజార్ పక్కన, సీతమ్మధార, విశాఖపట్నం – 530013. 12) మెస్సర్స్ శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రై. లి., #డి.నెం. 11–191/1, పంతులుగారి మేడ ఎదురుగా, పాత గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్–530026. 13) మెస్సర్స్ శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రై. లి., #డి.నెం.7–153, తెనాలి రోడ్, చేబ్రోలు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ –522212. 14) మెస్సర్స్ శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రై. లిమిటెడ్., సర్వే నెం. 113, చేబ్రోలు, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్–522212. 15) మెస్సర్స్ శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రై. లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పుప్పునేని శివ నాగేశ్వరరావు, చిరునామా: # పుప్పునేని సదన్, 50–28–16/1, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం–530013. 16) శ్రీమతి కుర్ర సుజాత (GPA హోల్డర్), భర్త : రవీంద్రబాబు, మర్రిపాలెం, ఉన్నవ, గుంటూరు–522233.

బకాయి మొత్తం: రూ. 98,15,77,281.00 (అక్షరాల తొంభై ఎనిమిది కోట్ల పదిహేను లక్షల డెబ్బై ఏడు వేల రెండు వందల ఎనభై ఒకటి రూపాయలు మాత్రమే) తేది. 30.06.2025 నాటికి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

4. తనఖాపెట్టిన ఆస్తి–04: (గుంటూరు జిల్లా, కాకుమాను సబ్-రిజిస్ట్రేషన్, కాకుమాను మండలం, గరికపాడు గ్రామం, తెలగాయపాలెం శివారు, ఒరిజినల్ రిజిస్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం. 1821/2011, తేది. 03–10–2011). గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, కాకుమాను ఎస్ఆర్ఓ., గరికపాడు గ్రామం, తెలగాయపాలెం పంచాయితీ దక్షిణంవైపు, ఎస్.నెం. 942–2, డి.నెం. 2–2, డోర్ నెం. 2–2, మొత్తం ఎ. 7.62 సెంట్ల విస్తీర్ణంలో 213.5 చ॥గ॥ లేదా 179.34 చ॥మీ॥ భూమి మరియు అందులోని రెసిడెన్షియల్ & కమర్షియల్ బిల్డింగ్ (జి+1) శ్రీ పుప్పునేని రాజేష్, తండ్రి: శ్రీ వి. శివనాగేశ్వరరావు పేరునగలదు. డాక్యుమెంట్ ప్రకారం హద్దులు: తూర్పు: కుర్రా నాగేశ్వరరావు మరియు ఇతరుల స్థలం, దక్షిణం: కుర్రా శేషయ్య స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: బండ్ల సోమయ్య మరియు ఇతరుల ఉమ్మడి గల్లీ.

రిజర్వు ధర: రూ. 47,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 4,70,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 47,000/-

5. తనఖాపెట్టిన ఆస్తి–05: (గుంటూరు జిల్లా, చేబ్రోలు ఎస్ఆర్ఓ., వట్టిచెరుకూరు పంచాయితీ మరియు గ్రామం, ఒరిజినల్ రిజిస్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం. 1255/2003, తేది. 23–06–2003). గుంటూరు జిల్లా, చేబ్రోలు ఎస్ఆర్ఓ., వట్టిచెరుకూరు పంచాయితీ & మండలం, వట్టిచెరుకూరు గ్రామం, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం. 9111351001139, అసెస్‌మెంట్ నెం. 856, డోర్ నెం. 9–80/3, యస్.నెం. 127/C లో మొత్తం 630 చ॥గ॥ లేదా 526.76 చ॥మీ॥ విస్తీర్ణంలో కమర్షియల్ భూమి & అందులోని బిల్డింగ్ మరియు గోడౌన్ యావత్తు ఆస్తి శ్రీమతి పుప్పునేని లలిత కుమారి, భర్త: శ్రీ వి. శివ నాగేశ్వరరావు గారికి చెందినది. ఐటమ్ నెం–1 (630 చ॥గ॥లు). డాక్యుమెంట్ ప్రకారం హద్దులు: తూర్పు: వేల్పూరి వెంకటేశ్వర్లు యొక్క భూమి, దక్షిణం: 24 అ॥ల రోడ్డు, పడమర: కందిమళ్ల ఆకాలత యొక్క భూమి, ఉత్తరం: 18 అ॥ల రోడ్డు.

ఐటమ్ నెం–2 (79 చ॥గ॥లు). గుంటూరు జిల్లా, చేబ్రోలు SRO, వట్టిచెరుకూరు పంచాయితీ & మండలం, వట్టిచెరుకూరు గ్రామం, యస్.నెం. 127/C లో శ్రీమతి పుప్పునేని లలితకుమారి, భర్త: శ్రీ వి. శివ నాగేశ్వరరావుకు చెందిన 79 చ॥గ॥ లేదా 66.05 చ॥మీ॥లు భూమితో అందులోని గోడౌన్. డాక్యుమెంట్ ప్రకారం హద్దులు: తూర్పు: ఇ. వాసుదేవరావు ఆస్తి, దక్షిణం: 24 అ॥ రోడ్డు, పడమర: వి. సాంబశివరావు ఆస్తి, ఉత్తరం: డి కోటేశ్వరరావు ఆస్తి.

రిజర్వు ధర: రూ. 82,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 8,20,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 82,000/-

6. తనఖాపెట్టిన ఆస్తి–06: (గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, లింగాయపాలెం గ్రామం, రిజిస్టరు కాని విల్ డీడ్ తేది 27–09–2020) (లింక్ డాక్యుమెంట్స్ : రిజిస్టర్డ్ అమ్మకం డీడ్ నెం.2772/2006 తేది.24.03.2007 మరియు రిజిస్టర్డ్ ఎక్స్ఛేంజ్ డీడ్ నెం.634/2007, తేది.23.03.2007) గుంటూరు జిల్లా, చేబ్రోలు సబ్-రిజిస్ట్రీ 1, చేబ్రోలు మండలం, చేబ్రోలు పంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం.113/3 లోని ఎకరా 2.59 సెంట్లు, సర్వే నెం.113/4 లోని ఎకరా 6.67 సెంట్లు, సర్వే నెం.113/5 లోని ఎకరా 0.57 సెంట్లు, సర్వే నెం.113/8 లోని ఎకరా 6.00 సెంట్లు మరియు సర్వే నెం.107 లోని ఎకరా 3.06 సెంట్లు, మొత్తం ఎకరా 18.89 సెంట్లులోని భూమి విస్తీర్ణం 0.975 ఎకరాలు లేదా 4,718.99 చ॥గ॥లు డోర్ నెం.7–154 లో ఉన్న రెసిడెన్షియల్ భూమి & భవనం (జి+2 ఫ్లోర్స్) శ్రీ పుప్పునేని రాజేష్ మరియు శ్రీ పుప్పునేని దినేష్, తండ్రి: శ్రీ వి. శివ నాగేశ్వరరావు పేరునగలదు. డాక్యుమెంట్ ప్రకారం హద్దులు: తూర్పు: గవర్నమెంట్ డొంక, దక్షిణం: మెస్సర్స్ శ్రీకర్ కాటన్ స్పిన్నింగ్ మిల్స్ యొక్క భూమి, పడమర: పెమ్మనేని అబ్బాయి గారి భూమి, ఉత్తరం: పెమ్మనేని శివ నాగేశ్వ రావు గారి భూమి.

రిజర్వు ధర: రూ. 6,50,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 65,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 6,50,000/-

7. తనఖాపెట్టిన ఆస్తి–7: (గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, లింగాయపాలెం గ్రామం, ఒరిజినల్ రిజిస్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం. 636/2007, తేది. 24–03–2007) గుంటూరు జిల్లా, చేబ్రోలు సబ్-రిజిస్ట్రీ, చేబ్రోలు మండలం, చేబ్రోలు పంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం.113/3 లోని ఎకరా 2.59 సెంట్లు, సర్వే నెం.113/4 లోని ఎకరా 6.67 సెంట్లు, సర్వే నెం.113/5 లోని ఎకరా 0.57 సెంట్లు, సర్వే నెం.113/8 లోని ఎకరా 6.00 సెంట్లు మరియు సర్వే నెం.107 లోని ఎకరా 3.06 సెంట్లు, మొత్తం ఎకరా 18.89 సెంట్లులోని భూమి విస్తీర్ణం 0.75 ఎకరాలు లేదా 3,629.99 చ॥గ॥లు డోర్ నెం.7–154 లో ఉన్న రెసిడెన్షియల్ భూమి & భవనం (జి+2 ఫ్లోర్స్) శ్రీ వి. శివ నాగేశ్వరరావు పేరునగలదు. డాక్యుమెంట్ ప్రకారం హద్దులు: తూర్పు: గవర్నమెంట్ డొంక, దక్షిణం: మెస్సర్స్ శ్రీకర్ కాటన్ స్పిన్నింగ్ మిల్స్ యొక్క భూమి, పడమర: పెమ్మనేని అబ్బాయి గారి భూమి, ఉత్తరం: పెమ్మనేని శివ నాగేశ్వరరావు గారి భూమి.

రిజర్వు ధర: రూ. 5,20,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 52,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 5,20,000/-

8. తనఖాపెట్టిన ఆస్తి–08: (గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, లింగాయపాలెం గ్రామం, ఒరిజినల్ రిజిస్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం. 1366/2019, తేది. 01–03–2019). గుంటూరు జిల్లా, మందడం ఎస్ఆర్ఓ., APCRDA, తుళ్లూరు మండలం, లింగాయపాలెం గ్రామం, సర్వే నెం. 38, కమర్షియల్ ప్లాట్ నెం. 21–C18, బ్లాక్ నెం.2123, సెక్టార్–74, కాలనీ నెం. 341, టౌన్‌షిప్ నెం. 6 నందు మొత్తం విస్తీర్ణం 1000 చ॥గ॥ లేదా 836.1270 చ॥మీ॥ ఖాళీ స్థలం శ్రీ పుప్పునేని రాజేష్, తండ్రి: శ్రీ వి. శివ నాగేశ్వరరావు పేరునగలదు. డాక్యుమెంట్ ప్రకారం హద్దులు: తూర్పు: రెసిడెన్షియల్ ఖాళీ భూమి, దక్షిణం: ప్లాట్ నెం 6–74–341–2123–22–D33, పడమర: 17.00 మీ॥ రోడ్డు, ఉత్తరం: రెసిడెన్షియల్ ఖాళీ భూమి.

రిజర్వు ధర: రూ. 1,79,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 17,90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,79,000/-

9. తనఖాపెట్టిన ఆస్తి–09: (గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, లింగాయపాలెం గ్రామం, ఒరిజినల్ రిజిస్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం. 1365/2019, తేది. 01–03–2019). గుంటూరు జిల్లా, APCRDA, మందడం ఎస్ఆర్ఓ., తుళ్లూరు మండలం, లింగాయపాలెం గ్రామం, సర్వే నెం. 32, బ్లాక్ నెం.2127, సెక్టార్–74, కాలనీ నెం. 341, టౌన్‌షిప్ నెం. 6, కమర్షియల్ ప్లాట్ నెం. 12–C3 కొలగల 540 చ॥గ॥ లేదా 451.5086 చ॥మీ॥ ఖాళీ స్థలం శ్రీ వి. దినేష్, తండ్రి: శ్రీ వి. శివ నాగేశ్వరరావు పేరునగలదు. డాక్యుమెంట్ ప్రకారం హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 6–74–341–2127–7–C4, ప్లాట్ నెం. 6–74–341–2127–8–C6, దక్షిణం: ప్లాట్ నెం 6–74–341–2127–13–C3, పడమర: 15.60 మీ॥ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 6–74–341–2127–11–C5.

రిజర్వు ధర: రూ. 97,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 9,70,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 97,000/-

10. తనఖాపెట్టిన ఆస్తి–10: (గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, లింగాయపాలెం గ్రామం, ఒరిజినల్ రిజిస్టర్డు డీడ్ డాక్యుమెంట్ నెం. 1364/2019, తేది. 01–03–2019). గుంటూరు జిల్లా, APCRDA, మందడం ఎస్ఆర్ఓ., తుళ్లూరు మండలం, వెలగపూడి గ్రామం, బ్లాక్ నెం.2177, సెక్టార్–85, కాలనీ నెం. 405, టౌన్‌షిప్ నెం. 7, సర్వే నెం. 172, 171, 95, 96, కమర్షియల్ ప్లాట్ నెం. 4–K9 కొలగల 690 చ॥గ॥ లేదా 576.9276 చ॥మీ॥ ఖాళీ స్థలం శ్రీ పుప్పునేని రాజేష్ మరియు శ్రీ పుప్పునేని దినేష్, తండ్రి: శ్రీ వి. శివ నాగేశ్వరరావు పేరునగలదు. డాక్యుమెంట్ ప్రకారం హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 7–85–405–2177–15–k10, దక్షిణం: ప్లాట్ నెం 7–85–405–2177–5–k9, పడమర: 17.00 మీ॥ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 7–85–405–2177–3–k10.

రిజర్వు ధర: రూ. 1,24,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 12,40,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,24,000/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి బాకీలు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్ www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 31-07-2025, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా